విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 16, మార్చి 2023

మహిళ హక్కుల కోసం పోరాడుదాం

ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మావతి

విశాలాంధ్ర-గుంతకల్లు : నేటి సమాజంలో మహిళలకు జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు మహిళల అనేక వాటి సమస్యల పై నిర్మూలన దిశగా మహిళ హక్కులను సాధించుకునేందుకు పోరాడుదామని మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మావతి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని సీపీఐ కార్యలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లౌకిక వాదాన్ని కాపాడండి మెజారిటీ బుజ్జగింపుల ధోరణిని ఓడించండి అనే నినాదంతో సదస్సును నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహిళా సమాఖ్య నియోజకవర్గం కార్యదర్శి రామాంజనమ్మ అధ్యక్షతన వహించారు.ఈ సదస్సుకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మావతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి ప్రసాద్,మండల సీఎస్ డీటి సుబ్బలక్ష్మి,ఏ ఎస్ ఐ మంజుల,గర్ల్స్ హై స్కూల్ ఉపాద్యాయులు జ్యోతిలక్ష్మి,జ్యోతిశ్రీ హాజరైయ్యారు.ఈ సంధర్భంగా పద్మావతి మాట్లాడుతూ... మహిళలేనిదే సృష్టి లేదు దేశంలోనే సగభాగం ఉన్న మహిళలకు ఆనాడే మహిళా కార్మికులకు పని గంటలు తగ్గించాలని మహిళా కార్మికుల హక్కుల కోసం నిరక్షరాస్యత నిర్మూలన కోసం ఓటు హక్కు స్త్రీ పురుషుల సమానత్వం బాల్య వివాహాల నిర్మూలన కోసం వితంతు వివాహాల కోసం సతీసహగనం అన్తి హక్కు నిర్మూలన కోసం మహిళా చట్టాల కోసం సాధించిన ఎంతోమంది మహనీయులలో క్లారా జెట్ కిన్ పోరాటం చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. కుటుంబ ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో మహిళ అభ్యున్నతి కోసం అనుకూలమైన చట్టాలు పటిష్ట పరచాలని స్వేచ్ఛ సమానత్వం సాధికారత కోసం స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ మహిళల పైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళా రిజర్వేషన్ కోసం మద్యపాన నిషేధం కోసం పెరుగుతున్న నిత్యావసరాల ధరల కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసినప్పటికీ జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలన చేస్తూవుందన్నారు.ఈ నిరంకుశ పాలన నిర్మూలన కోసం మహిళలకు అండగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకురాలు సునీత ,మహిళ సమైక్య పట్టణ సభ్యులు శంషబి ,శాంతమ్మ, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు, మహిళలు పాల్గొన్నారు.

ఈ- క్రాప్ బుకింగుతోనే ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-రాప్తాడు: ఈ- క్రాప్ బుకింగుతోనే ప్రభుత్వ పథకాలు అందుతాయని జేడీఏ చంద్రానాయక్ అన్నారు. వ్యవసాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని హంపాపురం గ్రామం రైతుభరోసా కేంద్రం పరిధిలో రబీ 2022-23 ఈ-క్రాప్ బుకింగులో భాగంగా ఈ-క్రాప్ బుకింగ్ జాబితా సామాజిక తనిఖీ ప్రదర్శనను ఆయన ఆకస్మాతుగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ రైతులతో గ్రామ సభ నిర్వహించి జాబితాలో ని పేర్లు ను చదివి వినిపించి సరిగా ఉన్నాయా లేదా అని రైతులతో తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని ఈ-పంటలో నమోదైన పంటలు క్షేత్ర స్థాయిలో సాగు

చేశారా లేదా అనే విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కుడా తాము నమోదు చేసుకున్న పంట తాలూకా వివరాలను రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్లి సరిచూసుకోవాలని, పంట బీమా, పంట కొనుగోలు తదితర పథకాలకు రైతులు అర్హత పొందాలంటే బయోమెట్రిక్ వేలిముద్ర తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ జరుగుతున్న తీరుతెన్నులను మండల వ్యవసాయ అధికారి జి.శుభకర్ వివరించారు. ఏఓతోపాటు విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్ అంజనరెడ్డి ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

15 నుంచి నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గుంతకల్లు : అగ్రిగోల్డ్ బాధితుల పరిహారం కోసం ఈనెల 15,16,17 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు బుధవారం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ తెలిపారు. వ అగ్రిగోల్డ్ బాధితుల పరిహారం కోసం ఈనెల 15, 16 ,17 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్షలు సామూహిక సత్యాగ్రహం అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 40 లక్షల అగ్రిగోల్డ్ బాధితులు ప్రజా సంఘాలతో కలిసి పోరాటం ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పుల్లయ్య,రామకృష్ణ, మల్లయ్య, ఉమ్మర్ భాష పాల్గొన్నారు.

మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు శిక్షణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వీరబ్బాయి అధ్యక్షతన క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు జిల్లాలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాల మీద మరియు ఆయా ఆరోగ్య కార్యక్రమాల ఆన్లైన్ నమోదు ప్రక్రియ మీద 15 రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులను నిపుణులైన వైద్యాధికారులు డాక్టర్ హర్ష, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ అమర్నాథ్ నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు పూర్తయిన తర్వాత మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లకు జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. సుజాత, డా. చెన్నకేశవులు చేత శిక్షణ తరగతుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారిణి భారతి బాలికల నిష్పత్తి మరియు బేటీ పడావో బేటి బచావో ప్రాముఖ్యతను వివరించారు. డిప్యూటీ డెమో త్యాగరాజు, వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

పూడ్చిన శవానికి పోస్టుమార్టం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలం దర్గాహొన్నూరు గ్రామంలో గత ఏడాది నవంబర్ 2వ తేదీన 11 కేవీ విద్యుత్ తీగలు తెగి ట్రాక్టర్ ట్యాలీపై పడిన ఘటనలో వన్నక్క (52), రత్నమ్మ (40), శంకరమ్మ (34), పార్వతి (48)లు అనే నలుగురు మహిళా కూలీలు మృతి చెందగా మరుసటి రోజు లక్ష్మీ (38) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఘటనలో సుంకమ్మ (48) కూడికాలు కోల్పోయి ఐదు మాసాల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేక ఇటీవల డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకుంది. గాయాలు నయం కాక మంగళవారం వేకువజామున పరిస్థితి విషమించడంతో సుంకమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. మృతి చెందిన సుంకమ్మను కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం సాయంత్రం దర్గాహొన్నూరు గ్రామంలో శ్మశానవాటికలో అంత్యక్రియలు చేశారు. బుధవారం పత్రికల్లో సుంకమ్మ మృతి చెందిన విషయం ప్రచురణ కావడంతో అధికారులు బుధవారం మధ్యాహ్నం దర్గాహొన్నూరు గ్రామానికి చేరుకున్నారు. ఎస్ఐ శివ, తహశీల్దార్ శ్రీనివాసులు సమక్షంలో మృతురాలి భర్త బొజ్జప్ప, కుటుంబ సభ్యులతో పూడ్చిన సుంకమ్మ శవాన్ని బయటికి తీసి రాయదుర్గం వైద్యాధికారి ప్రభావతి శవానికి పోస్టుమార్టం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదంలో గాయపడిన్నట్లు గతంలో కేసు నమోదైనట్లు ఎస్ఐ శివ తెలిపారు. మృతిరాలి భర్త భోజ్జప్ప ఫిర్యాదు మేరకు పూడ్చిన శవానికి పోస్టుమార్టం చేసిన్నట్లు ఎస్ఐ శివ, తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-కనేకల్లు: మండల పరిధిలో బెనేకల్ గ్రామం నందు బుధవారం ఉదయం బెనేకల్ గ్రామం నందు ఉన్న వ్యవసాయ కూలీలు సుమారు 30 మంది దాకా వ్యాన్లో వ్యవసాయ కూలీ కోసం బెనేకల్ నుండి ఉద్దేహాళ్ గ్రామానికి డ్రైవర్ ఆనంద్ తీసుకుని వెళుచుండగా ఎస్ఆర్ఎన్ క్యాంప్ బెనేకల్ మార్గం మధ్యలో వెంకట్రావు పొలం దగ్గర మలుపు వద్ద స్టీరింగ్ కట్ అవడంతో వ్యాను అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పంట కాలువలోకి దూసుకు వెళ్ళింది. రోడ్డు పక్కన ఉన్నటువంటి పెద్ద రాయి ఉన్నందువల్ల వ్యానుకు వెనుక భాగంలో ఉన్నటువంటి బంపర్ కు రాయి పట్టుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. వ్యాన్లో వెనుక భాగంలో ఉన్నటువంటి కూలీలు స్వల్ప గాయాలతో బ్రతుకు జీవుడా అంటూ దేవ నామస్మరణంతో బయటపడ్డారు. గాయాలైనటువంటి కూలీలను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స కోసం వైద్యశాలకు పంపించినట్లు తెలియజేశారు. అక్కడ ఉండే చూసిన ప్రజలు సమాచారం అందించారు..

ఎమ్మెల్సీ ఎన్నికల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పేర్కొన్నారు.బుధవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూ కళాశాలలో కడప- అనంతపురం- కర్నూలు జిల్లాల పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కోసం సిబ్బందిని ఏర్పాటు చేసి ఇప్పటికే రెండుసార్లు శిక్షణ ఇవ్వడం, కౌంటింగ్ హాల్ లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏజెంట్ల నియామకం కూడా జరుగుతోందన్నారు. ఎన్ని ఓట్లు పోలయ్యాయో దాన్నిబట్టి ఎన్ని రౌండ్ల కౌంటింగ్ నిర్వహించాలనే దానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు ఉండగా, గురువారం ముందుగా పోలింగ్ స్టేషన్ వారిగా ఓట్లు విడగొట్టిన తర్వాత బండ్లింగ్ చేసి వాటిని డీటెయిల్డ్ కౌంటింగ్ కి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 25,884 ఓట్లు పోల్ కాగా, డీటెయిల్డ్ కౌంటింగ్ కి కౌంటింగ్ హాల్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేయగా, 2 రౌండ్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. 2 రౌండ్స్ కోసం ఇనిషియల్ కౌంటింగ్ అయ్యాక ఆరు గంటలు పట్టే అవకాశం ఉందన్నారు. 6 గంటల తర్వాత

మొదటి ప్రాధాన్యత ప్రకారం ఎవరైనా గెలిచారా లేదా, కోటా ఎవరికైనా వచ్చిందా లేదా అనేది తెలుస్తుందని, కోటా రాని పక్షంలో అక్కడి నుంచి ఎలిమినేషన్స్ మొదలవుతుందన్నారు. ఎలిమినేషన్ మొదలైన తర్వాత ప్రతి అభ్యర్థి ఓట్లను వేరే వాళ్లకు ప్రాధాన్యత ప్రకారం ట్రాన్సర్ చేసుకుంటూ ఏ స్టేజీలో కోటా క్రాస్ అవుతుందో ఆ స్టేజ్లో ఫలితం డిక్లేర్ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి గురువారం రాత్రికి గానీ, శుక్రవారం ఉదయంలోపు ఫలితాలు వెల్లడించే అవకాశం ఉందన్నారు.పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 49 మంది అభ్యర్థులు ఉన్నారని, ఓట్లు కూడా 2.45 లక్షల వరకు ఓట్లు పోలయ్యాయని, ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ హాల్లో 24 టేబుల్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 388 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, మొదటి 16, 17 రౌండ్లు పోలింగ్ స్టేషన్ బాక్సులు తీసుకువచ్చి పేపర్స్ సరిచూసుకొని బండ్లింగ్ చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ గురువారం సాయంత్రం వరకు జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం డిటైల్డ్ కౌంటింగ్ మొదలు పెడతామని, మొత్తం 2.45 లక్షల వరకు ఓట్లు ఉన్నాయి కాబట్టి కౌంటింగ్ 10, 11 రౌండ్లు వచ్చే అవకాశం ఉందని, ఒక్కో రౌండ్ కౌంటింగ్ 2:30 గంటల నుంచి 3 గంటలు పట్టే అవకాశం ఉందన్నారు. డిటైల్డ్ కౌంటింగ్ మొదలైన 24 గంటల తర్వాత 17వ తేదీ సాయంత్రం నాటికి మొదటి ప్రాధాన్యత ప్రకారం కోటా వచ్చిందా లేదా అనేది చెప్పగలుగుతామన్నారు. కోటా రాని పక్షంలో ఎలిమినేషన్స్ మొదలవుతాయని, ఎలిమినేషన్స్ మొదలయ్యేకొద్ది కోటాకి ఎంత గ్యాప్ ఉందో చూసుకొని పలు రౌండ్ల ఎలిమినేషన్ లో ఫలితం వచ్చే అవకాశం ఉందన్నారు. గ్యాప్ ఎక్కువగా ఉంటే ఎక్కువ మంది అభ్యర్థులు ఎలిమినేషన్స్ అయితేనే కోటా వచ్చే అవకాశం ఉందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ మొదలైన మూడవరోజు మధ్యాహ్నం నుంచి సాయంత్రంలోపు ఫలితం ఇచ్చే అవకాశం ఉందన్నారు.ఉపాధ్యాయుల నియోజకవర్గానికి సంబంధించి ఓట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి ఒక రోజులోనే కౌంటింగ్ పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. కౌంటింగ్ హాల్లో ఎన్ని టేబుల్స్ పడితే అన్ని టేబుల్స్ ఏర్పాటు చేసి సిబ్బందికి శిక్షణ ఇచ్చి కౌంటింగ్ సూపర్వైజర్ తో పాటు మైక్రో అబ్జర్వర్ ని, ముగ్గురు అసిస్టెంట్లను ఇవ్వడం జరిగిందని, సిబ్బందికి పేపర్లను మడత పెట్టడంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, డిఆర్ఓ గాయత్రీ దేవి, సిపిఓ ప్రేమచంద్, ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, మధుసూదన్, రవీంద్ర, తిప్పే నాయక్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : అనంతపురం జేఎన్టీయూలో లోని స్ట్రాంగు రూం, కౌంటింగు హాలులను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి కౌంటింగు ఏర్పాట్లు... లైటింగు, సి.సి కెమేరాల పనితీరు, అభ్యర్థులు/ ఏజెంట్లు, అధికారుల వాహనాల ఎంట్రీ, పార్కింగ్, తదితరాలపై సమీక్ష చేశారు. అంతేకాకుండా... పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, తదితర చర్యలపై స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగంతో కలసి చర్యలు తీసుకోవాలి.కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట చర్యలు చేపట్టాలి, కౌంటింగు ఫలితాల అనంతరం విజయోత్సవాలు, ర్యాలీలు నిషేధం. ఉల్లంఘిస్తే చర్యలుజిల్లా ఎస్పీతో పాటు అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, తదితరులు వెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: బంధువుల ఇంటిలో ఓ ముసలావిడ బుధవారం ఉదయం మృతి చెందింది. మరణ వార్త విని చివరి చూపు చూడడానికి ఒకే కుటుంబ సభ్యులు పేపర్ వ్యాన్ లో బయలుదేరి ప్రమాదానికి గురయ్యారు. వివరాలు ఇలా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం పులికల్లు గేటు వద్ద బుధవారం జరిగిన ఈ ప్రమాదంలో డ్రైవర్ నిజాముద్దీన్ సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో కళ్యాణదుర్గంలో ప్రాథమిక చికిత్స అందించి అనంతపురం తరలించారు. కనేకల్ మండలం ఆదికాంపల్లి చెందిన ఓ కుటుంబం వారి బంధువుల ఇంట్లో ఓ ముసలావిడ మృతి చెందిన విషయం తెలుసుకొని కళ్యాణదుర్గం మండలం కోడిపల్లికి బయలుదేరారు. మార్గమధ్యంలో వీరు ప్రయాణిస్తున్న పేపర్ వ్యాన్ పులికల్ గేటు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించిపోయి బస్సు షెల్టర్ కి ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకున్నారు. కళ్యాణదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేకపోతుకు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం బోయలపల్లి లో తాము పెంచుకున్న మేకపోతుకు పుట్టినరోజు వేడుకలు చేసి ఔరా అనిపించారు. ఓ యజమాని తనకు పుట్టిన పిల్లలతోపాటు అంతే అభిమానంతో ప్రేమతో పెంచుకున్న మేకపోతుకు మొదటి సంవత్సరం పుట్టినరోజును ఘనంగా జరిపారు. మూడు కిలోల కేకు తెచ్చి ఇరుగుపొరుగు వారిని పిలిపించి వైభవంగా జరిపించారు. బోయలపల్లి కి చెందిన వెంకటేశులు, పద్మావతి లు పెంచుకుంటున్న మేక సరిగ్గా ఏడాది కిందట (14.03.2022) పిల్లకు జన్మనిచ్చింది. ఆ పిల్ల మేకపోతుగా పెరిగింది. చూడ ముచ్చటగా ఉన్న మేకపోతుకు తన ఇంట్లో శుభకార్యం చేయాలని తలచిన ఆ యజమానులుద్దరూ మంగళవారం రాత్రి పుట్టినరోజు వేడుకలు చేసి ఔరా అనిపించారు. గ్రామస్తులు కూడా వెంకటేష్ దంపతులను అభినందించి మూగజీవుల పట్ల తన ప్రేమను చాటుకున్నాడని ప్రశంసించారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి ఆర్జీఎం సుల్తానా పేర్కొన్నారు. బుధవారం ఫ్యామిలీ ఫీజీసియన్ ప్రోగ్రాంలో భాగంగా కలహోళ గ్రామంలో వైద్యాధికారి సుల్తానా బిపి, సుగర్, గర్భవతులు, బాలింతలు, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 104 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు వ్యక్తి గత పరిశుభ్రత పాటించమని, పోస్తికాహారం తినమని, శారీరక శ్రమ చేయమని, సమయానుకూలంగా మందులు వాడాలని, ఆరోగ్య సూచనలు చేశారు. అలాగే గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి వైద్య సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఏఎన్ఎం అరుణ కుమారి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-గోరంట్ల: కర్ణాటక ప్రాంతం నుండి అక్రమంగా మద్యం తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు మద్యం స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. గోరంట్ల మండలం లోని కోరెవాండ్లపల్లి క్రాస్ వద్ద మండలం లోని గుమ్మయ్యగారి పల్లి గ్రామానికి చెందినా(1)డి.రామంజి, వయసు (54) తండ్రి లేట్ నరసింహప్ప , గుమ్మయ్యాగారిపల్లిపల్లి గ్రామము, గోరంట్ల మండలం, ఇతని వద్ద కర్ణాటకరాష్ట్రనికి చెందిన ఓల్డ్ అడ్మిరల్ (1000 ఏం ఎల్) అను ఇంగ్లీష్ అక్షరములుగల మొత్తం 8 మద్యం బాటిల్లు మరియు ఒక హెూండా కంపనికి చెందిన ఆక్టివా మోడల్ గా వుండి దాని రిజిస్ట్రేషన్ నంబరు ఏపి 02 బి 6891 వాహనాలను సీజ్ చేశామన్నారు. మరియు గోరంట్ల ఎస్ ఐ బాబు గోరంట్ల మండలంలోని మరెడ్డిపల్లి గ్రామ శివారులో మరెడ్డిపల్లి గ్రామ నివాసి అయిన (2) ఏ నాగరాజు(41) తండ్రి నరసింహప్ప,మేరేడిపల్లి పల్లిగ్రామము,గోరంట్ల మండలం, ఇతని వద్ద కర్ణాటక రాష్ట్రనికి చెందిన పైవార్డ్స్ చీర్స్ విస్ కీ (90 ఏం ఎల్)అను ఇంగ్లీష్ అక్షరములుగల 192 మద్యం టెట్రా ప్యాకెట్లు మరియు ఒక మోటార్ సైకిల్ని పరిశీలించగా, దాని రిజిస్ట్రేషన్ నంబరు ఏపి-02-బి ఎల్-6864 , (3) మరియు గోరంట్ల ఎస్ ఐ ఇక్బాల్ బాషా గోరంట్ల మండలంలోని మందలపల్లి గ్రామము ముద్దాయి మునేప్ప ఇంటి ముందర మందలపల్లి గ్రామ నివాసి అయిన మునేప్ప(61) తండ్రి వెంకటరామప్ప, మందలపల్లి గ్రామము, గోరంట్ల మండలమని, ఇతని వద్ద కర్ణాటక రాష్ట్రనికి చెందిన హైవార్డ్స్ చీర్స్ విస్కీ (90 ఏం ఎల్)అను ఇంగ్లీష్ అక్షరములు గల 40 మద్యం టెట్రా ప్యాకెట్లు ఉ ండి పై ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్ట్కి పంపడమైనది రెండు ద్విచక్ర వాహనాలు మరియు హై వార్డ్ చీర్స్ విస్కీ (90 ఏం ఎల్) 232 టెట్రా ప్యాకెట్లు మరియు (1000 ఎం ఎల్) 08 లీటర్ బాటిల్లు లను సీజ్ చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

విశాలాంధ్ర- రాప్తాడు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యమైన పోషకాహారం అందించాలని ఏఐఎస్ఏ అనంతపురం నగర ఇన్చార్జ్ మంజునాథ్ కోరారు. మండలంలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక సమావేశమై అందుతున్న వసతుల గురించి ఆరా తీశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు అందుతున్న పథకాలు, మెనూ ప్రకారం భోజన వసతి నాణ్యత తదితర వాటి గురించి ఆరా తీశారు. భోజనంతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని వసతులు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉజ్జినప్ప, మహేంద్ర, మహేష్ తదితరులు ఉన్నారు.

వివాహానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని నాగుల గుడ్డం తాండ గ్రామంలో నివాసం మూడ్ లక్ష్మక్క మూడ్ కమలానాయక్ కుమార్తె ఆదిలక్ష్మి బాయి వివాహనికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు. మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహ నాయక్, ప్రసాద్ నాయక్, మాజీ డీలర్ శ్రీనయక్, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, రంగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-శెట్టూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపనగా చేపడుతున్న గ్రామ సచివాలయ వ్యవస్థ నీరుగారుస్తున్న దాదాపుగా 10 రోజుల నుంచి డ్యూటీ కి రాకుండా గ్రామ సచివాలయం అందుబాటు లేకుండా పింఛన్ లబ్ధిదారులు చుట్టూ తిప్పుకుంటూ లబ్ధిదారులు ఆవేదన చెందారు. బసంపల్లి, శెట్టూరు గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులుకు కిష్టప్ప, శ్రీధర్ శర్మ, దుర్గేష్ జనవరి నెల పింఛన్లు ఇవ్వకుండా లబ్ధిదారులు చుట్టూ తిప్పుకుంటున్నాడు బాధితులు తెలియజేశారు. అదేవిధంగా వైయస్సార్ బీమా పథకం కింద అనారోగ్యంతో మృతి చెందిన గాజుల కుమార్, గాజుల లోకేష్, చెందినవారికి తక్షణ సహాయం మంజూరైన డబ్బులు ఇవ్వలేదని బాధితులు ఫిర్యాదు చేశారు. సెలవు పెట్టకుండా ఇష్టానుసారంగా ఉద్యోగం చేస్తున్నాడు. అయినా కూడా అధికారులు మాత్రం అతనిపైన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరతుగా వ్యవహరిస్తున్నారని బాధితులు మండల ఇంచార్జ్ ఎంపీడీవో ఫిర్యాదు చేశారు. బాధితులు మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు అండదండలు చూసి రెచ్చిపోతున్న వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి మండల నాయకుడు శ్యాంసుందర్ చౌదరి, బాధితులు పాల్గొన్నారు .

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అమడగూరు: నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారంచౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ పార్టీలోనికి కొత్త వ్యక్తులు చేరాలనుకునే వారు లోకేష్ బాబు ఆధ్వర్యంలో మార్చి 21వ తేదీన పుల్లగంపల్లి, దొన్నికోట క్రాస్ వద్ద పార్టీలోనికి ఆహ్వానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, దోడ్డం నరసింహమూర్తి, మాజీ రాజారెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ కృష్ణారెడ్డి, ఆది, రమణ, సీన, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులందరికీ పరీక్షా సమయానికి అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ బుధవారం ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్‌కు బుధవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు విజయభాస్కర్, నాయకులు చైతన్య, సుధీర్, నాగమోహన్, రాజేష్, కృష్ణ , తాహిర్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విజయభాస్కర్ మాట్లా డుతూ ప్రతి ఒక్క ఎక్స్ప్రెస్ బస్సు, ఆర్డినరీ బస్సులు అని తేడా లేకుండా ప్రతిష్టాపు వద్ద బస్సులు నిలపాలని తెలిపారు. ముఖ్యంగా రామగిరి కనగానపల్లి చెన్నై కొత్తపల్లి కొత్తచెరువు కృష్ణాపురం తాడిమర్రి నుంచి విద్యార్థులు పరీక్షలు రాయడానికి పరీక్షా సమయానికి రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ధర్మవరం కి వస్తున్నారన్న విషయాన్ని గుర్తించాలని వారు సూచించారు. సకాలంలో విద్యార్థులకు బస్సులు నడక పోతే ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు తెలియజేశారు.

కిష్టప్ప మరణం పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-పుట్టపర్తి: బత్తలపల్లి మండలానికి చెందిన ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన హమాలి యూనియన్ అధ్యక్షుడు కిష్టప్ప మరణం పార్టీకి తీరనిలోటని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ కిష్టప్ప పార్టీ శాఖ పరమైన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడు అన్నారు. ఇలాంటి నాయకుడిని పార్టీ కోల్పోవడం బాధాకరమన్నారు. కిష్టప్ప మరణానికి సిపిఐ పార్టీ తరఫున నివాళులర్పిస్తున్నామన్నారు.

జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండలపరిధిలోని తలమర్లవాండ్లపల్లి రైతు భరోసాకేంద్రంలో బుధవారం వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ప్రభుత్వ పథకాలును తెలియజేశారు. పంటనమోదు జాబితాను ప్రదర్శించారు. పంట నమోదులో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ కు దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ఎఈవో కవిత, కార్యదర్శి రమనప్ప నాయుడు, వ్యవసాయశాఖ వాలింటర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం అంగన్వాడి సిబ్బంది, ఆయాలు సూపర్వైజర్లు వర్కర్లు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శాంత లక్ష్మి, డిఎల్డిఓ శివారెడ్డి పాల్గొని మహిళల ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు ప్రత్యేక హక్కులు కల్పించాలని, మహిళలు శ్రమజీవులని, వారికి ప్రత్యేకమైనటువంటి చట్టాలు అవసరమని, వీటి ద్వారానే మహిళలు రక్షింపబడుతున్నారని, మహిళలు శాంత స్వభావులని, పురుషులతో పోటీపడి నేటి మహిళలు రాణిస్తున్నారని, అలాగే పురుషులతోపాటు పోటీపడి అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పుడు మహిళలు పురుషులతో పోటీపడి చదువు అన్ని రంగాలలోనూ రాణించడం వలన శ్రీ శక్తి పెరుగుతుందని వారు తెలిపారు. మహిళా దినోత్సవానికి ప్రత్యేక పోటీలు నిర్వహించిన వారికి ఉద్యోగ బాధ్యతలు ప్రత్యేకంగా రాణించిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుజాత, అలివేలమ్మ, అనురాధ, పుష్పలత, ఈరమ్మ, 6 మండలాల అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీ నియామకం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గానికి సంబంధించిన వాల్మీకి సాధికార ఫెడరేషన్ కమిటీని నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రకటించారు. ఈ కమిటీలో నియోజకవర్గ అధ్యక్షుడిగా ధర్మవరంకు చెందిన చిల్లా బొట్టు కిష్టప్ప, ఉపాధ్యక్షులుగా నాగులూరుకు చెందిన లింగప్ప, ధర్మారంకు చెందిన లోమడ గోపాల్, రాఘవంపల్లికి చెందిన మందల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ముదుగుబ్బ మండలం భూధనం పల్లికి చెందిన కణం చంద్రాను నియమించారు. అదేవిధంగా అధికార ప్రతినిధులుగా చిన్న అచ్చం గారి రాజు, మల్కాపురం కిష్టప్ప ,మందల రామ్మోహన్, కొండన్న గారి శివయ్య,కార్యనిర్వాహక కార్యదర్శులుగా శివయ్య, సాకే రాజా, మందల శేఖర్, వెంగముని, మందల సూర్యనారాయణ, కార్యదర్శులుగా పూలకుంట్ల మహేష్, చింతమేకల శ్రీనివాసులు, మందల ధనుంజయ, సద్దల లక్ష్మీనారాయణ, దురుగల్లు రాములను నియమించడం జరిగింది.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం నుంచి ప్రథమ సంవత్సర ఇంటర్ పరీక్షలు ప్రారంభమైనాయి. స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాల తోపాటు గుప్తా జూనియర్ కళాశాల, రోళ్ల, అగళి , కేజీబీవీ, రోళ్ల మురళి జూనియర్ కాలేజ్ మొత్తం 5 కళాశాల విద్యార్థులకు స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాల సెంటర్ లో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు తెలుగు సబ్జెక్టు కు పరీక్షలు నిర్వహించగా జనరల్ కేటగిరీ లో 199 మంది కి గాను 191 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ కేటగిరీ లో 27 మందికి గాను 27 మంది హాజరు అయ్యారు. ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించి పర్యవేక్షించారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా సుమన్ లాల్ నాయక్, స్పెషల్ ఆఫీసర్ గా మహేష్ పరీక్షల నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చక్రదారి తెలిపారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, శివ సాయి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు సిద్ధంగా ఉంచాలని, పరీక్ష హాల్లో లైట్లు, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

కొత్తచెరువు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల శివ సాయి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. బుధవారం ఈ కేంద్రాల్లో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు సిద్ధంగా ఉంచాలని, పరీక్ష హాల్లో లైట్లు, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన కోరారు.

ధర్మవరంటౌన్: పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో అనగా వాసవి జూనియర్ కాలేజ్, ఏపీ మోడల్ కాలేజ్, ప్రభుత్వ బాలుర కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సీతారామయ్య జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరపు విద్యార్థులకు తెలుగు, హిందీ ,సంస్కృతం, ఉర్దూ పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా డివి ఈవో రఘునాథరెడ్డి వాసవి కళాశాల, ఏపీ మోడల్ కాలేజ్, ప్రభుత్వ బాలుర కాలేజీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలోని గదులను వారు క్షుణ్ణంగా పరిశీలిస్తూ, విద్యార్థులకు తాగునీటి వ్యవస్థ, వెలుతురు, ఫ్యాన్ అన్ని ఉన్నాయా? లేదా? అన్నవి వారు పరిశీలించారు. . అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాలలో మొత్తం 1,304 మంది విద్యార్థులు ఉండగా 1,270 మంది హాజరు కాగా 34 మంది గైరహాజరు అయినారని తెలిపారు. మొత్తం మీద 97.4 శాతం హాజరు కావడం జరిగిందని వారు తెలిపారు.

దేవాలయ నిర్మాణానికి మైనార్టీ నేత విరాళం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కరావులపల్లి గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న కరావులీశ్వర దేవాలయ నిర్మాణానికి హిందూపురం పార్లమెంట్ మైనార్టీ సహాయ కార్యదర్శి, మాజీ కోఆప్షన్ సభ్యులు అజ్మతుల్లా రూ.5000లు నగదు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గొల్ల శ్రీరాములు, రంగప్ప, రామకృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు అజ్మతుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.

స్మశాన వాటిక ఆక్రమించారు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని సంజీవరాయనపల్లి రహదారి సమీపంలోని దోబీ ఘాట్ పైన గల సాదు శెట్టి సంఘానికి సంబంధించిన స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని ఆ సంఘ సభ్యులు బుధవారం డిప్యూటీ తహసిల్దార్ హనుమంతు, పోలీస్ స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మా కులస్తుడైన ఓ వ్యక్తి సర్వేనెంబర్535-2, లో 0,96 సెంట్లు,535-3ఏ, లో 0.82 సెంట్లు, 536-1 లో0.57 సెంట్లు భూమిని సుభాన్ సాబ్ అనే వ్యక్తికి విక్రయించారు. ఈ విషయంలో కులస్తులు అతనిపై విరుచుకు పడడంతో 10 సెంట్లు భూమిని అతను వెనక్కి వ్రాసి ఇచ్చారు. అయితే ఇటీవల సుభాన్ సాబ్ వద్ద నుంచి శైలజ నాగరాజు(పంచాయితీ కార్యదర్శి) కొనుగోలు చేసి లే-అవుట్లు వేశారు. దీంతో స్మశాన వాటిక పూర్తిగా ఆక్రమణకు గురైపోయింది. ఈ విషయంపై భూ యజమాని దృష్టికి తీసుకెళ్లగా స్పందించడం లేదు, కావున సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మృతి

సీపీఐ నాయకుల నివాళి



విశాలాంధ్ర -బత్తలపల్లి: హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కిష్టప్ప (54)ఆకస్మిక మృతి చెందాడు. స్థానిక నివాసం ఉంటున్న క్రిష్టప్ప ప్రతిరోజు లాగే తమ విధులను నిర్వహించి మంగళవారం సాయంకాలం ఇంటికి వెళ్ళాడు. నిద్రిస్తున్న సమయంలో బుధవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో చాతిలో నొప్పి అంటూ తన భార్యకు సూచించడంతో వెంటనే బంధువులు స్థానిక ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్ళగానే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు బంధువులు పేర్కొన్నారు. ఆయన ఏఐటియుసి అనుబంధం లక్ష్మీ నరసింహ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మేస్త్రి కామ్రేడ్ కిష్టప్ప పనిచేస్తున్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, హమాలి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీకే కృష్ణుడు, హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రాష్ట్ర సమితి సభ్యుడు నారాయణ, సత్యసాయి జిల్లా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుళ్లాయప్ప, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ తదితరులు వచ్చి కిష్టప్ప మృతదేహంపై ఎర్ర కండువా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కిష్టప్ప అమాలి యూనియన్ నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొని ఎంతో కష్టపడ్డాడని ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇరువురికి కంటి వెలుగు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నేత్రదానం అనేది ఇరువురికి కంటి వెలుగును ఇస్తుందని యువర్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు వైకే శ్రీనివాసులు, సున్కు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం మాట్లాడుతూ ఈ యువర్స్ ఫౌండేషన్ సంస్థ 2015 లో ప్రారంభించబడి వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 170 కి పైగా నేత్రదానాలను స్వీకరించి, హైదరాబాద్ బంజారాహిల్స్ లో గల ప్రముఖ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి వారికి నేత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పాఠశాలలకు, కళాశాలలకు, దేవాలయాలకు దాతల ద్వారా అనేక కార్యక్రమాలను కూడా చేపట్టడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇటీవలే అనంతపురంలో ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి హైదరాబాద్ వారిచే కూడా సత్కార అభినందనలు కూడా పొందడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు. నేత్రదానం చేయువారు సెల్ నెంబర్లు 9441184004 కు గాని 9440683100 కు సంప్రదిస్తే నేత్రాలను స్వీకరించడం జరుగుతుందన్నారు.

ఆటో దగ్ధం... రూ.80 వేలు నష్టం

ఆర్థికసాయం చేయాలంటూ ఆటో కార్మికుడు అభ్యర్థన

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో రెండు ఆటోలకు నిప్పు పెట్టడం జరిగింది. ఒక్క ఆటో పూర్తిగా కాలి బూడిద అయింది. ఇంకో ఆటోకు స్వల్పంగా కాలినట్లు ఆటో కార్మికులు తెలిపారు. వివరాల్లోకెళ్తే గోరంట్ల పట్టణంలోని సాయిబాబా ట్యాంక్ ఏరియాలో ఎస్సీ కాలనీ మక్కా మసీద్ సమీపంలో అద్దె ఇంటిలో నివాసం ఉన్న మహబూబ్ బాషా కుమారుడు రెహమాన్ అప్పుచేసి ఆటో కొనుగోలు చేసి రాత్రి భవళ్లు కష్టపడి ఆటో తోలుకుంటూ తన భార్య ఇద్దరు పిల్లలు చిన్న పిల్లలతో కష్టతరంగా జీవనం కొనసాగిస్తూ వస్తున్నాడు. ఆటోను రాత్రి సమయంలో ఇంటి ముంగిట పెట్టేవాడు అతనితో పాటు అక్కడున్న ఆటో కార్మికులు దాదాపు ఐదారు ఆటోలు అక్కడే రాత్రిపూట పెట్టేవారు. యథాతథంగా రాత్రి కూడా అక్కడే పెట్టారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలకు కు నిప్పు పెట్టారు. వెంటనే రెహమాన్ తండ్రి మహబూబ్ బాషా లేచి చూసేసరికి ఒక్క ఆటో పూర్తిగా కాలిపోయింది. పక్కనున్న షాకీర్ ఆటోకు సీటు మాత్రమే అంటుకుంది.అంతలో నీటితో మంటలు ఆర్పారు. నిరుపేద ఆటో కార్మికుడైన రెహమాన్ ఆటో మాత్రం పూర్తిగా కాలిపోయి నిర్జీవిడయిపోయాడు. ఉన్న ఆటో కాలిపోవడంతో భార్య పిల్లల జీవనం కొనసాగేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

80 వేల రూపాయలు అప్పు చేసి తీసుకున్న ఆటో పూర్తిగా దగ్ధమైందని బాధితుడు రెహమాన్ తెలిపాడు. గత మూడు నెలల క్రితం కూడా టాప్ సీట్లు కోసి వేసి, ఇంజన్లో మట్టి పోసినట్లు, తర్వాత మరమ్మతులు చేయించుకుని, నిన్నటి రోజు పిల్లలకు ఆరోగ్యం బాగాలేక హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చూయించుకొని రాత్రి 9 గంటలకు వచ్చామని, ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తూ మాలాంటి నిరుపేదలకు ఇలాంటి సంఘటన జరిగితే మేమెలా బ్రతికేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మాకు ఏదైనా ఆర్థిక సాయం చేయాలని రెహమాన్ ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా కాన్షిరాం జన్మదినం

విశాలాంధ్ర హిందూపురం టౌన్: బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యవర్ కాన్షిరాం 89 వ జయంతి సందర్భంగా ఆబాద్ పేటలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో హిందూపురం నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం అధ్యక్షులు నాజీమ్ బాష అధ్యక్షత జయంతి సభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ మాన్యువర్ కాన్షీరాం మహనీయుల ఆశయాలును బహుజన సమాజ్ పార్టీ కి పునాదులు గా మలుచుకొని పార్టీ ని అనతికాలంలోనే మూడో అతిపెద్ద జాతీయ పార్టీ గా అవతరించిందని, భారత దేశానికి గుండెకాయ లాంటి అతిపెద్ద రాష్ట్రానికి బేకన్ కుమారి మాయావతి ని నాలుగు సార్లు ముఖ్యమంత్రి ని చేసిన ఘనత మాన్యువర్ కాన్షిరాం దేనని పేర్కొనడం జరిగింది. విశిష్ట అతిథులు పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి హరికుమార్ నియోజకవర్గ ఇన్చార్జీలు చౌళూరు రామాంజనేయులు, శిరివరం మూర్తి లు మాట్లాడుతూ కాన్షీరాం ఆశయాలును ప్రజలలోకి తీసుకుపోవడానికి కార్యకర్తలు కష్టపడి పని చేసి పార్టీ బలోపేతం చేయాలన్నారు. అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప, ప్రధాన కార్యదర్శి నారాయణప్ప, ఎమ్మెల్ నారాయణ,రిటైర్డ్ ఎమ్ ఇ ఓ పెన్నయ్య, ఆదినారాయణ, బాలకృష్ణ పెద్దన్న,రాము, గంగప్ప కొండప్ప, చిరంజీవి, చంద్రశేఖర్, గంగాధర్, నరసింహులు, రఫీక్, చలపతి,తిరుమలేష్ ,రవికుమార్, నారాయణ స్వామి, నియోజకవర్గం కమిటి నాయకులు పట్టణ కమిటీ నాయకులు అన్నీ మండలలాల కమిటీ నాయకులు పార్టీ అభిమానులు సానుభూతి పరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం టిడిపి కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశాన్ని వారు నిర్వహించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నారా లోకేష్ కి ధర్మవరం ఎప్పుడూ గుర్తింపు ఉండేలా పాదయాత్రను విజయవంతం చేయాలని, ఇందుకు అందరూ కూడా సైనికుల్ల పని చేయాలని వారు తెలిపారు. నేడు ప్రజలందరూ కూడా మూడు సంవత్సరాల వైసీపీ పాలనలో విసుగు చెందారని, టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. లోకేష్ చేపట్టిన పాదయాత్ర ధర్మవరం నియోజకవర్గంలో మూడు రోజులు పాటు సాగుతుందన్నారు. ఈ పాదయాత్రకు నియోజకవర్గంలోని ప్రతివాడు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా టిడిపి శ్రేణులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, చింతలపల్లి మహేష్ చౌదరి, పని కుమార్, బోయ రవిచంద్ర, కూనుతురు వేణుగోపాలరెడ్డి, పురుషోత్తం గౌడ్, పోతుకుంట లక్ష్మన్న, కాచర్ల కంచన్న, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మారుతి స్వామి, కరణం ప్రభాకర్, సాహెబ్బి, మేకల రామాంజనేయులు, గద్దం కుళ్లాయప్ప, బిబి, గొట్లూరు శీన, దేవరకొండ రామకృష్ణ, సీనా, పటాన్ బాబు ఖాన్, అంబటి సనత్, రాళ్లపల్లి షరీఫ్, చిత్ర రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

నియోజకవర్గం లో టీడీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ వాల్మీకి సాధికార కమిటీ ఉపాధ్యక్షులు టైలర్ గోపాల్ తెలిపారు. పట్టణంలోని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గం వాల్మీకి సాధికార కమిటీ నూతన కార్యవర్గాన్ని పరిటాల శ్రీరామ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ వాల్మీకి సాధికార కమిటీ ఉపాధ్యక్షులుగా 26వ వార్డుకు చెందిన టైలర్ గోపాల్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి వాసులకు చోటు

విశాలాంధ్ర -బత్తలపల్లి: వాల్మీకి బోయ తెదేపా సాధికారిక ఫెడరేషన్ కమిటీలో మండల వాసులకు అవకాశం కల్పించారు. స్థానిక మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి కథనం మేరకు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా రాఘవంపల్లి గ్రామానికి చెందిన మండల శ్రీనివాసులు, నియోజకవర్గ కార్యదర్శిగా గ్రామానికి చెందిన సద్దల లక్ష్మీనారాయణ, నియోజవర్గ బాధ్యుడు పరిటాల శ్రీరామ్ నియమించడం జరిగిందన్నారు. అనంతరం మండల శ్రీనివాసులు, సద్దల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కమిటీలో చోటు కల్పించిన ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్‌కి మరియు రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపామన్నారు.

15 నుంచి నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గుంతకల్లు : అగ్రిగోల్డ్ బాధితుల పరిహారం కోసం ఈనెల 15,16,17 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు బుధవారం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ తెలిపారు. వ అగ్రిగోల్డ్ బాధితుల పరిహారం కోసం ఈనెల 15, 16 ,17 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్షలు సామూహిక సత్యాగ్రహం అగ్రిగోల్డ్ కస్టమర్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 40 లక్షల అగ్రిగోల్డ్ బాధితులు ప్రజా సంఘాలతో కలిసి పోరాటం ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పుల్లయ్య,రామకృష్ణ, మల్లయ్య, ఉమ్మర్ భాష పాల్గొన్నారు.